# హక్కుల పరిభాషను వ్యాప్తిచేసిన 'స్వేచ్ఛ'ను తీర్చిదిద్దిన బాలగోపాల్

యం. కోదండరామ్

స్వేచ్ఛపత్రిక పౌరహక్కుల స్పృహను కలిగించడంలో చాలా ముఖ్యమైన పాత్ర వహించింది. అప్పటివరకు హక్కులనగానే అందరికీ రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల అధ్యాయం మాత్రమే గుర్తుకు వచ్చేవి. కానీ హక్కులు పోరాటాల నుండి ఉద్భవిస్తాయని, పోరాటాల వల్లనే అమలులోకి వస్తాయన్న అవగాహనను స్వేచ్ఛ పత్రిక కలిగించింది. ఇంకొక విషయమేమిటంటే వివిధ ఘటనలపై హక్కుల దృక్పథం నుండి వ్యాఖ్యానించి స్వేచ్ఛ హక్కుల పరిభాషను వ్యాప్తి చేసింది.

పౌరహక్కుల సంఘం స్వతంత్రమైన సంస్థగా రూపుదిద్దుకుంటున్న తరుణంలోనే స్వేచ్ఛ పత్రిక ఏర్పడింది. 1981లో ఇది గోడపత్రికగా మొదలైంది. వరంగల్, హైదరాబాద్ నగరాలలో ముఖ్యమైన బస్‌స్టాప్‌లలో ఈ పత్రికను వేసేవాళ్ళం. సెక్రటేరియట్ ఎదురుగా ఎల్.ఐ.సిని ఆనుకొని ఉన్న బస్‌స్టాప్‌లో ఈ పత్రికను బాగా చదివే వాళ్ళు. ప్రతి వారానికొకసారి స్వేచ్ఛ అని పైన అచ్చువేసిన న్యూస్‌పేపర్ సైజు కాగితంపైన పౌరహక్కుల ఉల్లంఘనకు సంబంధించిన ఘటనలపై రాసి అంటించేవాళ్ళం. అప్పట్లో జిరాక్స్ లేదు. కనుక ప్రతి గోడపత్రికను చేతితోనే రాయవలసి వచ్చేది. ఎప్పుడైనా పనిబడి ఆలస్యం అయితే ఎల్.ఐ.సి, సెక్రటేరియట్ ఉద్యోగస్తులు పత్రిక రాలేదని అడిగేవాళ్ళు. అట్లా 1980లో మొదలై 1988 దాకా గోడపత్రిక నడిచింది.

పని ఒత్తిడి పెరగడంతో ఆపైన గోడపత్రిక ఆగిపోయింది. అప్పుడే పత్రిక అవసరమన్న ఆలోచన అందరిలోనూ వచ్చింది. పౌరహక్కుల భావనను వ్యాప్తి చేయడానికి కొత్త కార్యకర్తలను తయారు చేసుకోవడానికి పత్రిక ఉపయోగపడుతుందన్న ఆలోచనతోనే జూలై 1984లో స్వేచ్ఛ పత్రికను ప్రారంభించాము. హక్కుల సంఘం స్వతంత్రంగా పనిచేయాలన్న నిర్ణయానికి వచ్చినాము. కనుక ఆ పంఘం తరపున భావవ్యాప్తికి ఒక పత్రిక అవరసరమేనని అనుకున్నాం.

ఆ పత్రిక లోగోను జయధీర్ తిర్మల్‌రావు గారు ఆకర్షణీయంగా డిజైన్ చేయించి ఇచ్చినారు. పత్రికలో రావలసిన ప్రధాన శీర్షికల రూపకల్పనలో బాలగోపాల్ ముఖ్యపాత్ర వహించారు. రిపోర్టులే కాక ముఖ్యమైన సమస్యలపై అవగాహన కల్పించడానికి వ్యాసాలు, హక్కుల ఉద్యమ చరిత్రలో ప్రాముఖ్యమైన ఘట్టాలపై చరిత్ర వ్యాసం మొదట పత్రికలో ఉన్న అంశాలు ఆ తరువాత సంఘం కార్యకలాపాలపై నివేదికలను వార్త శీర్షికలో వేయాలని నిర్ణయించాము. ప్రతీ సంవత్సరం మొదటి సంచికలో ఆ క్రితం సంవత్సరం జరిగిన హక్కుల ఉల్లంఘన ఘటనలపై వివరాలను వేసేవాళ్ళం. ప్రతి సంచికలో ఇతర రాష్ట్రాల హక్కుల సంఘాల నివేదికలను పొరుగు రాష్ట్రాల నివేదిక రూపంలో అచ్చువేసే వాళ్ళం. తెలుగులో ఏ పత్రిక తేవాలన్నా ప్రధాన సమస్య రాసేవాళ్ళ కొంత రాసేవాళ్ళు కూడా అందరూ రాయరు. కనుక ఒకరిద్దరి పైన మొత్తం భారం పడేది. స్వేచ్ఛకు ఎక్కువ రిపోర్టులు వ్యాసాలు రాసేది బాలగోపాల్. అయితే ఎవరి పేరు పెట్టవద్దని నిర్ణయించడం వలన ఈ విషయం గుర్తింపులోకి రాలేదు. రాయడమే కాక పత్రికను ఎడిట్ చేయడంలోనూ, అచ్చువేయించడంలోనూ బాలగోపాల్ ప్రధాన పాత్ర పోషించాడు.

బాలగోపాల్ కృషి వలన స్వేచ్ఛకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. 1990 దాకా సంచికలో రిపోర్టులకు ప్రాధాన్యత ఉండేది. పౌరహక్కుల ఉల్లంఘనకు సంబంధించిన అనేక ఘటనలపై నిజనిర్ధారణ కమిటీలు సేకరించిన సమాచారం ఆధారంగా నివేదికలు రూపొందేవి. బాలగోపాల్ రాష్ట్రమంతటా తిరిగేవాడు కనుక ఎక్కువగా రిపోర్టులు ఆయనే తయారు చేసేవాడు. 1986 తరువాత హక్కుల సంఘాల కార్యక్రమాల పరిధి పెరిగింది. మారుతున్న పరిస్థితిని బట్టి పత్రిక స్వభావం కూడా మారిపోయింది. జరుగుతున్న అనేక ఘటనలపై ముఖ్యంగా మతకల్లోలాలపై రిజర్వేషన్లపై తలెత్తిన వివాదాలపై, మతతత్వంపై స్త్రీలపై ఇంటాబయటా జరిగే దాడులపైన హక్కుల దృక్పథం నుండి విశ్లేషించి వివరణాత్మకమైన వ్యాసాలు రాయవలసి వచ్చింది.

ఈ దశలో బాలగోపాల్ ఎక్కువగా వ్యాసాలు రాసిండు. రిజర్వేషన్లపైన, హిందూమతతత్వంపైన రాసిన వ్యాసాలు చాలామంది చదివారు.

స్వేచ్ఛపత్రిక పౌరహక్కుల స్పృహను కలిగించడంలో చాలా ముఖ్యమైన పాత్ర వహించింది. అప్పటివరకు హక్కులనగానే అందరికీ రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల అధ్యాయం మాత్రమే గుర్తుకు వచ్చేవి. కానీ హక్కులు పోరాటాల నుండి ఉద్భవిస్తాయని, పోరాటాల వల్లనే అమలులోకి వస్తాయన్న అవగాహనను స్వేచ్ఛ పత్రిక కలిగించింది. ఇంకొక విషయమేమిటంటే వివిధ ఘటనలపై హక్కుల దృక్పథం నుండి వ్యాఖ్యానించి స్వేచ్ఛ హక్కుల పరిభాషను వ్యాప్తి చేసింది.

1990 ఆరంభం నుండి అన్ని సంఘాలు, పంస్థలు తమ సమస్యలను హక్కుల దృక్పథం నుండి చూసి, హక్కుల పరిభాషలో వ్యక్తం చేస్తున్నాయి. ఆ పరిణామానికి స్వేచ్ఛ పత్రిక దోహదపడింది.

*(1984లో 'స్వేచ్ఛ' ప్రారంభమయినప్పటి నుండి 1998 వరకు కోదండరాం 'స్వేచ్ఛకు' సంపాదకులు)*